



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 200

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 17 డిసెంబరు 2023


# అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్

● ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలి ● అసెంబ్లీలో వాడీవేడీ' చర్చ ● కేసీఆర్‌కు పదవులిచ్చిందే కాంగ్రెస్ : సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. ఈ నేపథ్యంలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ'గా చర్చ జరిగింది. అసెంబ్లీలో సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కేసీఆర్‌కు పదవులిచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఈ మేరకు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ'గా చర్చ జరిగింది. శనివారం శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పేరును సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. అనంతరం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని శాసనసభలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రతిపాదించగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి బలపరిచారు.

**తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర భారాసదే : భట్టి**
ఆ తర్వాత భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడకగా, సత్యదూరంగా ఉందని ఆరోపించారు. ఆయన మాట్లాడుతుండగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. 2014కు ముందు అన్యాయం జరిగిందనే తెలంగాణ కోసం కొట్లాడినట్లు చెప్పారు. ప్రసంగం మొదలు పెట్టడమే కేటీఆర్ దాడి చేస్తున్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. నిర్మాణాత్మక సూచనలు ఇస్తే తీసుకుంటామని తెలిపారు. "రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర భారాసదే. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా కట్టిన వ్యవస్థలు, సంస్థలను ధ్వంసం చేశారు. తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారు" అని భట్టి అన్నారు.

**50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి? :** దీంతో తెలంగాణ రాకముందు బీడువారిన భూములు ఉండేవని, 10 ఏళ్ల భారాస పాలనను విధ్వంసం అంటే.. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి?అని కేటీఆర్ ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వానికి 3 నెలల సమయం ఇద్దామని కేసీఆర్ చెప్పారన్నారు. భారాస అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షమేనన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు ఉన్నాయని, పదవుల కోసం పెదాలు మూసిన చరిత్ర కాంగ్రెస్‌ది అని చెప్పారు.

**మేం చెప్పే ప్రయత్నం చేసినా వారు తెలుసుకోరు : సీఎం రేవంత్ రెడ్డి..** కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. "కొంతమంది ఎన్‌ఆర్‌ఐలకు ప్రజాస్వామిక స్ఫూర్తి అంటే అర్థం తెలియట్లేదు. మనం ప్రయత్నం చేసినా కూడా వారు తెలు సుకోరు. సభ్యుల సంఖ్య ముఖ్యం కాదు.. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలి. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై పోరాడింది కాంగ్రెస్ నేతలే. కేసీఆర్‌కు వివిధ పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు.

**అప్పుడు ఒక్క పీజేఆర్ తప్ప ఎవరూ మాట్లాడలేదు : సీఎం రేవంత్ రెడ్డి**
సభను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు కలగజేసుకున్నారు. "అప్పుడు పోతిరెడ్డి ప్రాజెక్టును ఆపాలని మేం కోరాం. ఆరు కారణాలతో మేం ఆ రోజు రాజీనామా చేశాం. అప్పట్లో మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఎవరూ మాట్లాడలేదు. ఒక్క పీజేఆర్ తప్ప ఎవరూ పోతిరెడ్డిపాడుపై మాట్లాడలేదు. మేం గెలిచి కాంగ్రెస్ పార్టీకి భిక్ష పెట్టాం. మేం పొత్తు పెట్టుకోవడం వల్లే నాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆపై కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి కాకుండా ఢిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారు. పదేళ్లలో మహబూబ్‌నగర్‌లో వలసలు ఆగిపోయాయి. ఎన్‌ఆర్‌ఐలకు టికెట్లు అమ్ముకున్నది ఎవరో చెప్పాలి?. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఎవరో అందరికీ తెలుసు. మేనిఫెస్టోలోని హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి. కోటిన్నర మంది మహిళల ఖాతాలో రూ.2,500 వేస్తామన్నారు. డబ్బులు ఎప్పుడు ఇస్తారా? అని మహిళలు ఎదురుచూస్తున్నారు. మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే స్వాగతిస్తామన్నారు.

## తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినవారు ప్రతిపక్షంలో కూర్చున్నారన్న సీఎం రేవంత్ రెడ్డి

గతంలో అలంపూర్ ప్రాంతంలో వరద నీటిలో ఇళ్లు నష్టపోయిన సందర్భంలో.. ప్రతిపక్ష నేత కేసీఆర్ వచ్చి.. మీకు న్యాయం చేస్తానని, అవసరమైతే నంది నగర్‌లోని తన ఇంటిని అమ్మి అయినా మీకు ఇళు కట్టిస్తానని చెప్పారు.. మీ ఇల్లు అవసరం లేదు కానీ... వారికి ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఉంటే ఇవాళ మీకు (కేసీఆర్) ఇక్కడ (ముఖ్యమంత్రి స్థానంలో) నిలబడి మాట్లాడే అవకాశం వచ్చేది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనకు ప్రగతి భవన్‌లోకి ప్రవేశం కల్పించలేదని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారని శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం సమయంలో తెలంగాణ కోసం రాజీనామా చేసిన మాజీ డీఎస్పీ నళినిని పిలిపించి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు? అని సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో మండిపడ్డారు.

# రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతల విభాగం లో 2022లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నుండి అడిషనల్ డీజీ స్థాయి అధికారులకు డీజీపీ డిస్క్ అవార్డుల ప్రదానం డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి






**గుంటూరు,కలంకౌంటర్ :** రాష్ట్రవ్యాప్తంగా 2022లో క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా ఎస్పీలు, డిఐజిలు, ఐజి లు, అడిషనల్ డిజి లను గుర్తించి వారు అందించిన సేవల అర్హత అదరంగా 65 మందికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను మెడల్స్ ను ఈ రోజు మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ప్రధానం చేయడం జరిగింది. 15 మంది ఎస్పీలు గోల్డ్ మెడల్, 56 మంది కానిస్టేబుల్ నుండి ఐపిఎస్ లు సిల్వర్ మేడల్స్, 05 మంది డిఎస్పీలు,ఏఎస్ఐ లు బ్రోంజ్ మేడల్స్ ను డిజిపి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

**సత్ఫలితాలు ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్:** కన్విక్షన్ బేస్ పోలింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క యూనిట్ అధికారి సిపి/ఎస్పీ తమ పరిధిలోని అత్యంత ముఖ్యమైన ఐదు/ఆరు కేసులు తమ పర్యవేక్షణలో ప్రతిరోజు షెడ్యూల్ మేరకు కోర్టులో జరుగుతున్న కేసు ట్రైల్ పురోగతిపై సమీక్ష నిర్వహించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా ఈ సంవత్సరం తీవ్రమైన నేరాల నమోదు శాతంలో గణనీయంగా అదుపు చేయడం జరిగింది. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గత సంవత్సరంలో గుర్తించిన 165 కేసుల్లో న్యాయస్థానాలలో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి 100% శాతం నిందితులకు శిక్షలు విధించిన కోర్టులు. అదేవిధంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలైన అవినీతి నిరోధక శాఖ, సిఐడి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఇంటలిజెన్స్, ఏపిఎస్‌పి బెటాలియన్స్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ఈబి) విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలను సేకరించడం జరుగుతుంది. త్వరలోనే వారికి కూడా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను అందించడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఈ అవార్డులను అందించడం జరుగుతుంది. వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ మెడల్స్ అందించడం ద్వారా మరింత ఉత్సాహంతో వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహద పడుతుంది.







# ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ర్యాలీని ప్రారంభించిన హెూం మంత్రి తానేటి వనిత





**పశ్చిమగోదావరి జిల్లా,కలంకౌంటర్ :** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత హాజరయ్యారు. శనివారం స్థానిక బుద్దాల కన్వెన్షన్ హాల్ వద్ద ఆమె జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ...

- 2లో

# ఘనంగా సేమి క్రిస్మస్ వేడుకలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నోబెల్ కాలనీ షరన్ స్కూల్ లో సేమి క్రిస్టమస్ వేడుకలు శుక్రువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరైన ఫాదర్ జాస్పర్ క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థులకి న్యాయవాది లంకి శెట్టి బాలాజీ 10,000 రూపాయలు నోబెల్ హైస్కూలు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు 5,000 రూపాయలతో నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో మైత్రి ఫౌండేషన్ తరుపున వరప్రసాద్ , కె వేణుకుమార్ , రాధాకృష్ణ వార్డెన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సేమి క్రిస్మస్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# సిటీ బ్రాంచ్ సమావేశం లో పబ్బిశెట్టి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిటీ బ్రాంచ్ -1 డివో ఏజెంట్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిటీ బ్రాంచ్ మేనేజర్ పబ్బిశెట్టి శ్రీనివాసరావు , సిటీ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ వై ఎన్ శ్రీనివాసరావు , డెవలప్మెంట్ ఆఫీసర్ ఏ .నాగమోహన్ ఎల్ఐసిలో వచ్చిన కొత్త పాలసీ గురించి వివరించారు. అత్యధిక ప్రీమియం ఇచ్చిన డి ఓ యూనిట్ ఏజెంట్ అంబల గోవిందరావుని ఘనంగా సత్కరించారు

# మాచవరంలో బలహీన వర్గాల ఐక్యవేదిక..



**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** గురజాల నియోజకవర్గం మాచవరం పట్టణంలో పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక శనివారం జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జంగా కృష్ణమూర్తి. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ర్యాలీ గా బయలుదేరి రైస్ మిల్ నందు పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ సమావేశంలో పాల్గొని నూతనంగా నియమించిన మండల కార్యవర్గానికి నియామక పత్రాలు అందించి వారిని అభినందించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అన్ని ఐక్యంగా ఉండి వారి హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతానని సమావేశంలో ప్రసంగించిన లిపల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు, వైస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, ఐక్యవేదిక కన్వీనర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# వాసవి క్లబ్ ఆత్మీయ కలయిక



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం శ్రీ పాద ఫంక్షన్ హాల్ లో వాసవి క్లబ్ ఆత్మీయ కలయిక కార్యక్రమం దృశ్యం

# జనసేనతో మేం పొత్తులోనే ఉన్నాం : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**ఏలూరు,కలంకౌంటర్ :** జనసేనతో తమ పొత్తు ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. తమతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు జనసేన ఎక్కడా చెప్పలేదన్నారు. పొత్తులు బీజేపీ కేంద్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఆమె పర్యటించారు. అనంతరం దండమూడిలో జిల్లా కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజధాని అమరావతికి కేంద్రం నిధులు ఇచ్చింది. పార్లమెంటు సాక్షిగా అమరావతే ఏపీ రాజధాని అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా సాగుతోంది. త్వరలో పోలవరం ప్రాజెక్టున సందర్శిస్తాను. పోలవరం నిర్మాణానికి ప్రతి పైసా కేంద్రమే భరిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేలా పార్టీని సన్నద్ధం చేస్తున్నాం. దొంగ ఓట్లపై మేము కూడా పోరాడుతున్నాం. నకిలీ ఐడీలు సృష్టించి ఓట్లు నమోదు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లాం. ఏలూరు జిల్లాకే పీఎం ఆవాస యోజన కింద లక్ష ఇళ్లు కేటాయించాం. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇళ్లు నిర్మించిందో శ్వేతపత్రం ఇవ్వాలి.

# జగన్ రెడ్డి ని గద్దె దింపే భాధ్యత దళితులు తీసుకుంటారు

- కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ.




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగు తున్న అరాచకాలను, ధమన కాండను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మేనమా మ అంటూ గద్దెమెక్కిన జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దమన కాండను చూడలేకపోతున్నాడా? అని అలాగే పేరుకే పదవులు తప్ప ఎటువంటి అధికారాలు లేని వారిగా వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులు ఉన్నారని వారు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపకుండా వారి సొంత రాజకీయ ప్రయోజనం కోసం ఉండడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగాఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై మరణ హోమం సృష్టిస్తుందని అందుకు నిదర్శనమే తన సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేయడం, అలాగే మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ నీ పోలీసుల చేత చిత్రహింసలు పెట్టి వారి మరణానికి కారణం అయ్యాడని,అదేవిధంగా దళితుల సంక్షేమ పథకాలు నిలిపివేసి వారిని ఆర్థికంగా దెబ్బ తీశారు.దళితులపై దాడిజరుగుతున్నా నోరుమెదపనోడు దళితుల మేన మావయ్య ఎలా అవుతారని ప్రశ్నించారు. అదేవిదంగా రాష్ట్ర స్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ అంబెడ్కర్ విదేశీ విద్యకు పేరు మార్చి 16 నెలలు జైల్లో ఉన్నటువంటి జగన్ పేరు పెట్టడం అంబెడ్కర్ ని అవమానించినట్లేనని అదేవిధంగా రాష్ట్రంలోని దళితులందరు ఏకమై ఈ జగన్ మోహనరెడ్డి ని గద్దె దించి దళితుల పంతం -వైసీపీ అంతం అని పిలుపునిచ్చారు.అదేవిధంగా పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతూ ఈ పాదయాత్రలో యువనాయకుడు నారా లోకేష్ గారు ఈ ప్రభుత్వంలో దగా పడిన ప్రతి ఒక్కరిని ఓదారుతూ నేను ఉండానుఅంటూ భరోసానిస్తూ దిగ్విజయవంతంగా సాగుతున్న పాదయాత్ర ఈ నెల 20 తారీఖున విజయనగరం జిల్లా,నెల్లిమర్ల నియోజకవర్గం,భోగాపురం మండలం,పొలిపల్లి గ్రామంలో ముగింపు సభ నిర్వహించనున్నారు కావున ఈ ముగింపు సభకు రాష్ట్ర నలుమూలల ప్రజలు ,తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం వి రామకృష్ణ ,జిల్లా టి ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శి సాతులూరి నాంచారయ్య ,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఉడుములు నరేష్ ,గరికిముక్కు రాము తదితర ఎస్ సి సెల్ నాయకులు పాల్గొన్నారు .

# అంగన్వాడీలు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపిన చిలకలపూడి పాపారావు



**మోపిదేవి,కలంకౌంటర్ :** అంగన్వాడీలు న్యాయబద్ధమైన కోరికలను తక్షణమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిష్కరించాలని, అంగన్వాడి టీచర్లు లేకుండానే అంగన్వాడి కేంద్రాలను వీఆర్వోలు ను, సచివాలయ ఉద్యోగులు పెట్టి బలవంతంగా తాళాలు పగలగొట్టడం చాలా దారుణమని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు అన్నారు. శనివారం అవనిగడ్డలో ఐసిడిఎస్ కేంద్రం వద్ద అంగన్వాడి టీచర్లు వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన దీక్ష ఐదో రోజు చేరుకోగా వారి దీక్షకు మద్దతుగా చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ దొంగతనంగా అంగన్వాడి తాళాలు పగలగొట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం 26,000 గౌరవ వేతనం అనేది న్యాయబద్ధమైన కోరికని ఆయన అన్నారు. అందరు ముఖ్యమంత్రులు వేరు, జగన్మోహన్ రెడ్డి వేరు అని ఈ ముఖ్యమంత్రి సైకో ముఖ్యమంత్రి పాపారావు అన్నారు. అంతమంది ఎన్ని నిరసన దీక్షలు చేసిన ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ఈ ముఖ్యమంత్రి పట్టించుకోడని ఆయన అన్నారు. ఈ ముఖ్యమంత్రి ఉంటే మహా ఉంటే నాలుగు నెలలు ముఖ్యమంత్రిగా ఉంటారని, తర్వాత వచ్చేది జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వమని, ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీ యొక్క న్యాయమైన కోరికలన్నీ కూడా కూడా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అంగన్వాడి లు చేస్తున్న నిరసన దీక్షలను ఇప్పటికే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళమని ఆయన అన్నారు. ఎవరు కూడా అధైర్య పడకుండా పోరాటాలు కొనసాగించాలని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్లను, సచివాలయం ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, అంగన్వాడి టీచర్లను సవితి పిల్లలాగా చూస్తున్నారని ఆయన అన్నారు. అంగన్వాడీలు ఈ విధంగా పోరాటాలు చేయడం చాలా సంతోషమని, మీరు చేస్తున్న పోరాటానికి జనసేన పార్టీ తరపున పూర్తిగా అండగా ఉంటామని పాపారావు తెలిపారు. ఐదు రోజుల నుండి అంగన్వాడీ టీచర్లు వారి యొక్క న్యాయబద్ధమైన కోరికలను పరిష్కరించాలని కోరుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టౌన్ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, ఆ పార్టీ నేతలు అంగ్రాజ్ శ్రీనివాసరావు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందించాలి





**మోపిదేవి,కలంకౌంటర్ :** మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు షరతులు లేకుండా నష్టపరిహారం అందించాలని కృష్ణాజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవి మండలం తుఫాను వలన పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఒక్కరికీ నష్ట పరిహారం అందించాలని మోపిదేవి తాసిల్దార్ నవీన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ వైసిపిప్రభుత్వం రైతుల కు భరోసా కల్పించడంలో విఫలమైందని అందుకు నిదర్శనం వి కొత్తపాలెంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సూర్య ప్రకాష్ రావు నిదర్శనం అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, మోర్ల విజయలక్ష్మి, దీవి యుగంధరి, చందన రంగారావు, వేణు, దిడ్ల రాంబాబు, వేములపల్లి రవిచంద్, యక్కటి హనుమాన్, పవన్, బాల కోటేశ్వరరావు, దుట్టా రాగూర్, శివరామకృష్ణ, ఉప్పాల ఏసు, నందిగం శంకర్, కనకయ్య కొండేటి గాంధీ, పుట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి - గెట్టిబోయిన మల్లికార్జున



**పొన్నలూరు,కలంకౌంటర్ :** అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కొండపి నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గెట్టిబోయిన మల్లికార్జున అన్నారు. శనివారం పొన్నలూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు 5వ రోజు సమ్మెకు దిగారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు ఆందోళన చేపట్టారు. వారి ఆందోళనకు మద్దతుగా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జి మల్లికార్జున వారికి సంఘీభావం తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలతో పాటు రహదారిపై బైఠాయించి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ట్రాఫిక్ ఒకసారి ఆగిపోవడంతో పోలీసులు అక్కడికి వచ్చి ట్రాఫిక్ పునరుద్ధరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన విధంగా అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచలేదని, మాట తప్పిన మెడిమ తిప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీసం 26 వేల రూపాయలు నెలసరి వేతనాన్ని, అంగన్వాడి కార్యకర్తలకు అమ్మఒడివర్తించేలా, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్న ఇంట్లో ప్రభుత్వ పథకాలు వర్తించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చెప్పిన విధంగా అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలను పరిష్కరించాలని పాల్గొని నినాదాలు చేశారు.

# అంగన్వాడీలకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే స్వామి




**కొండపి, కలంకౌంటర్ :** తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఐదోవ రోజు నియోజకవర్గ కేంద్రమైన కొండేపిలో అంగన్వాడీలు ఆందోళనకు దిగారు. కొండపి శాసనసభ్యులు డోలాబాల శ్రీ వీరాంజనేయ స్వామి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ నుండి పోలీస్ స్టేషన్ వం-కు ర్యాలీగా పాల్గొని తాళాలు పగలగొట్టిన వారిని మీద చర్యలు తీసుకోవాల్సిందిగా వినత పత్రం పోలీస్ స్టేషన్ లో అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ర్యాలీని ప్రారంభించిన హోం మంత్రి తానేటి వనిత

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో తెలుగు భాషాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలుగు సాహిత్య, కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని హోంమంత్రి తానేటి వనిత గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక తెలుగు సాహిత్య అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఆంధ్ర రాష్ట్ర సాహితీ అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, మాజీ MLA ఈలి నాని, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి పాల్గొన్నారు. కళావేదిక అధ్వర్యంలోప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు – తెలుగు భాష సాంస్కృతిక ప్రదర్శనలు లో భాగంగా వివిధ కళాకారులతో నిర్వహించిన ర్యాలీలో వాణీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడేటట్లుగా తెలుగు తల్లి, భరతమాత, రాణి రుద్రమదేవి, మొల్ల, కవిత్రయం నన్నయ, తిక్కన, ఎర్రన వంటి కవుల వేషధారణలతో పాల్గొనడం పట్టణంలోని పలువురి ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.

# ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు: మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



**గుంటూరు,కలంకౌంటర్ :** రాజధాని అమరావతి విధ్వంసానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్పడి నాలుగేళ్లు అయిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీని జగన్ కామెడీ రాష్ట్రంగా మార్చారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారు. జగన్ టీమ్ అమరావతిని దోచేశారు. రాజధాని రైతులకు కౌలు ఇవ్వలేదు గానీ మూడు రాజధానులు ఎలా కడతారు? ప్రతిపక్ష నేతగా జగన్ ఆనాడు అమరావతిని స్వాగతించి అధికారం రాగానే మాట మార్చారు. అమరావతి, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బ్రాండ్‌ను జగన్ పాడుచేశారు. తెదేపా అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని నక్కా ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

# యువగళం సభకు పవన్ రావట్లేదు

- ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలోని భోగాపురం మండలం పోలిపల్లి సమీపంలోని భూమాత లేఅవుట్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే యువగళం పాదయాత్ర ముగింపు సభకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రావడం లేదని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "20వ తేదీన పోలిపల్లి గ్రామంలో యువగళం పాదయాత్ర ముగింపు సభ జరుగుతుంది. ఆ సభకి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ పాల్గొంటారు. ఈ సభకి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది కార్యకర్తలు హాజరు కానున్నారు. ఈ సభకి 16 కమిటీలు ఏర్పాటు చేశాం. ఈ సభకి 6 లక్షలు మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. వైసీపీ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. వైసీపీలోని అనేకమంది టీడీపీ పార్టీలో చేరడానికి రెడీ అవుతున్నారు. ఇది యువగళంలో భాగంగానే జరుగుతుంది. ఈ మధ్య చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో మ్యానిఫెస్టో సిద్ధం కాకపోవడంతో ఈ సభకి పవన్ కళ్యాణ్ హాజరు కావడం లేదు. త్వరలో పూర్తి మ్యానిఫెస్టో సిద్ధమైన తర్వాత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహిస్తాం. జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

# పలు నియోజకవర్గాలకు వైసీపీ ఇన్చార్జుల మార్పుపై లోకేశ్ స్పందన

**విజయవాడ, కలంకౌంటర్ :** ఇటీవల రాష్ట్రంలోని 11 నియోజవర్గాలకు వైసీపీ ఇన్చార్జులను మార్చుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై టీడీపీ అగ్రనేత నారా లోకేశ్ వ్యంగ్యంగా స్పందించారు. మన ఇంట్లో చెత్త తీసుకెళ్ళి పక్క ఇంటి ముందు పోసినంత మాత్రాన ఆ చెత్త బంగారం అవుతుందా...! అని ఎద్దేవా చేశారు. ఒక చోట అవినీతి చేసి, అసమర్థులుగా ముద్ర వేయించుకున్న వైసీపీ అభ్యర్థులు మరొక చోటుకు మారినంత మాత్రాన వారు మంచివాళ్లయిపోరు అని స్పష్టం చేశారు. ఓడిపోయే సీట్లు బీసీలకి ఇస్తున్న జగన్... గెలుస్తాం అనుకునే సీట్లు ఒకే సామాజిక వర్గం వారికి ఇస్తున్నాడని లోకేశ్ ఆరోపించారు. కానీ, టీడీపీ అలా కాదు... గెలిచే సీట్లు మాత్రమే బీసీలకు కేటాయిస్తుంది అని ఉద్ఘాటించారు. మన బీసీలు, మన ఎస్సీలు అంటూ జగన్ మోసం చేస్తున్నాడని విమర్శించారు.

# రాష్ట్రస్థాయి అవార్డులు గెలుచుకున్న టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




**కందుకూరు,కలంకౌంటర్ :** కమిషనరేట్ కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు 2022-2023 విద్యా సంవత్సరానికి గాను అత్యున్నత ప్రతిభ కనబరిచిన కళాశాలకు కొన్ని విభాగాలలో రాష్ట్రస్థాయి బహుమతులు అందజేశారు. ఈ నేపథ్యంలో టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు, రెండు విభాగాల నందు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రథమ బహుమతుల్ని కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉత్తమ హరిత కళాశాల గా మొదటి బహుమతి, విద్యార్థులకు సమ్మిళిత విద్య ను అందించే కేంద్రాల్లో కూడా మొదటి బహుమతిని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో పర్యావరణానికి మేలు చేసే అనేక హరిత కార్యక్రమాలు చేపట్టామని, తమ అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పర్యావరణం మీద అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. తమ కళాశాలలో సేంద్రియ వ్యవసాయం, అజోలా బయో ఫర్టిలైజర్, వర్మి కాంపోస్ట్, హైడ్రోపోనిక్స్, పుట్టగొడుగుల పెంపకం, స్పైరులినా కల్చర్, సౌర విద్యుత్తు వినియోగం (కళాశాల అవసరాలకు సౌర విద్యుత్తు వాడుకోవడమే కాకుండా అదనంగా మిగిల్చి ఎలక్ట్రిక్ గ్రిడ్ ద్వారా కళాశాలకు ఆదాయం పొందడం కూడా జరిగింది) లాంటి అనేక వినూత్న పద్ధతుల ద్వారా పర్యావరణ పరిరక్షణలో ముందంజలో ఉన్నామని తెలియజేశారు. ఇక సమ్మిళిత విద్యా కేంద్రానికి సంబంధించి తమ కళాశాలలో విద్యార్థులకు చదువుతోపాటు అనేక ఇతర బోధనేతర కార్యక్రమాలలో శిక్షణ అందించడం, విద్యార్థులు తమ జ్ఞానాన్ని మెరుగు పరచుకోవడంతో పాటు సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాల్లో పాల్గొనడంలో ముందంజలో ఉన్నారని, తమ కళాశాలలోని అన్ని బోధనా విభాగాలలో విద్యార్థుల యొక్క సృజనాత్మక శక్తిని పెంపొందించే వినూత్న కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్, రెడ్ రిబ్బన్ క్లబ్, మహిళా సాధికారిక కేంద్రం ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టామని-వాటికి గుర్తింపుగానే ఈ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో అంకితభావంతో పనిచేసిన అధ్యాపకులను, బోధ నేతర సిబ్బందిని మరియు విద్యార్థిని విద్యార్థులని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కృషి చేస్తుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# కందుకూరు నియోజకవర్గంలో టిడిపి ఓట్ల తొలగింపునకు వైసిపి కుట్ర ఇంటూరి నాగేశ్వరరావు




**కందుకూరు,కలంకౌంటర్ :** ఓటర్ల జాబితాల విషయంలో, కందుకూరు నియోజకవర్గ వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో శని వారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు అధిక సంఖ్యలో తొలగించేందుకు వైసీపీ నేతలు కుట్రకు తెరతీశారని ఆరోపించారు. చనిపోయిన వారి పేరుతో పదుల సంఖ్యలో ఫారం -7 లు పెట్టారని చెబుతూ అందుకు సంబంధించిన ఆధారాలను చూపించారు. కందుకూరు మండలంలోని పలుకూరు, కందుకూరు పట్టణంలోని 138వ నెంబర్ పోలింగ్ బూత్, గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం, ఇంకా అనేక చోట్ల వైసీపీ నేతలు అప్లికేషన్లు పెట్టారని తెలిపారు. చనిపోయిన వారి పేర్ల మీద 45 ఓట్లు తొలగించడానికి దరఖాస్తులు పెట్టారన్నారు. ఆత్మలు కిందికి దిగివచ్చి ఈ అప్లికేషన్లు పెట్టాయా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు.మరోవైపు బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించేందుకు కూడా వైసీపీ నేతలు ప్లాన్ చేశారని నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరు మండలంలోని కొండికందుకూరు, గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం, వలేటివారిపాలెం మండలంలోని బడేవారిపాలెం, పోలినేని పాలెం, లింగసముద్రం మండలంలోని మేదరమిట్లపాలెంతో సహా అనేక గ్రామాల్లో రాత్రికి రాత్రి వందల సంఖ్యలో ఫారం-7 లు పెట్టారని తెలిపారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న లోకల్ ఎమ్మెల్యే, ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ తరపున కూడా ఫారం-7 లు అందజేశామని, అయితే డబల్ ఎంట్రీ ఓట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆధారాలు జతచేస్తూ దరఖాస్తులు పెట్టామన్నారు. మరోవైపు కందుకూరు పట్టణంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# యువ గళం ముగింపు సభను విజయవంతం చేయండి

● **బెజవాడ ప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రం లో ఖాళీగా వున్న 2.30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసం చేసిన ముఖ్య మంత్రి జగన్ రెడ్డి కి బుద్ధి చెప్పేలా ఈ నెల 20 వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా భోగాపురం మండలం, పోలిపల్లి భూమాత లేఔట్ నందు జరగనున్న యువగళం - నవశకం పేర నిర్వహించనున్న బారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జగన్ రెడ్డి మాట మాటలు నమ్మి గడిచిన 5 సంవత్సరాలలో యువత మోసపోయారని వారి అభివృద్దే లక్ష్యంగా రానున్న తెదేపా ప్రభుత్వం లో 20లక్షలు ఉద్యోగాలు ఇస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని, లోకేష్ మద్దతుగా వుండేలా యువ గళం ముగింపు సభకు పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, నిరుద్యోగ యువత తరలి వచ్చి యువత మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొనే యువ గళం పాదయాత్ర ముగింపు సభకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు యువత, విద్యార్థులు యువగళం ముగింపు సభలో పాల్గొనాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పిలుపు నిచ్చారు.

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన హరి,భాస్కర్,మల్లికార్జున.





**ఒంగోలు,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ఒంగోలు విచ్చేసిన సందర్భంగా శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాద్ ఘనంగా సన్మానించారు. గుంటూరు రోడ్డు నందు గల శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ కార్యాలయంలో చిన్ని రామ సత్యనారాయణ ను, మహాసభ సభ్యులను ఘనంగా సన్మానించి, వె-ఎమొంటోలు అందజేశారు. పొదిలి పట్టణంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్ వారి నివాసమందు మహాసభ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. మార్కాపురంలో ఆర్యవైశ్య నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున ఆధ్వర్యంలో రామ సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య నాయకులు తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరువీధి ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శి షేగు షణ్ముఖం, ఉపాధ్యక్షులు మెంతాబ్రహ్మం గుప్తా, రాష్ట్ర అదనపు కోశాధికారి నారాయణ విశ్వేశ్వరరావు, అదనపు ప్రధాన కార్యదర్శి గుంట్ల మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు వందనం జగన్నాథరావు, ఆర్యవైశ్య నాయకులు వక్కలగడ్డ మల్లికార్జునరావు,గొంట్ల కృష్ణ, చీమకుర్తి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వెచ్చ సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వెలగా శ్రీరామ్మూర్తి,నేరెళ్ల శ్రీనివాసులు, మార్కాపురం, పొదిలి, ఒంగోలు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం డిప్లమో విద్యార్థుల విజయకేతనం- హరిబాబు



**కందుకూరు,కలంకౌంటర్ :** పాలిటెక్నిక్(డిప్లమో) విద్యార్థులకు జిల్లాస్థాయిలో ప్రభుత్వ నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో ప్రకాశం డిప్లమో విద్యార్థులు పలు విభాగాలలో విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ వి.హరిబాబు వెల్లడించారు. రెండవ సంవత్సరం డిప్లమో విద్యార్థి లక్ష్మీ వరప్రసాద్ 400 మీటర్ల రన్నింగ్ లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. ట్రిపుల్ జంప్ విభాగంలో జీ.ఓ.మణి ప్రథమ స్థానంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడని హరిబాబు వివరించారు. బాడ్మింటన్ లో పి.విజయ్ కుమార్ టీమ్ జిల్లాస్థాయిలో ద్వితీయ స్థాయి బహుమతిని ప్రకాశం విద్యార్థులు దక్కించుకోవడం హర్షదాయకమన్నారు. అలాగే 1500 మీటర్ల పరుగు పందెంలో ఫస్ట్ యర్ డిప్లమో విద్యార్థి కే.దేవేందర్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. జిల్లా స్థాయి పోటీలలో తమ విద్యార్థులకు దక్కిన తొలి అవకాశం లోనే పలు బహుమతులను గెలుచుకోవడం కాలేజీ అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎం.మీరావలి, డిప్లమా పర్యవేక్షకులు గురు శేషు,రజిని,పి.డి. సుబ్రహ్మణ్యంలు హర్ష వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారకులైన సిబ్బందిని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కే. విజయ్ శ్రీనివాస్ అభినందించారు.

# రోగులకు మోతాదుకు మించి మందులు వాడితే ఆర్ఎంపీల పై చర్యలు - డి ఎం హెచ్ ఓ ఎస్. రాజ్యలక్ష్మి



**కొండేపి, కలంకౌంటర్ :** రోగులకు మోతాదుకు మించి మందులు వాడిన ఆర్ఎంపీలపై చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎంహెచ్వో ఎస్ రాజ్యలక్ష్మి హెచ్చరించారు. శనివారంకొండేపిలో పలు ఆర్ఎంపి హాస్పిటల్స్ ను, మెడికల్ ల్యాబ్స్ ను, ప్రైవేటు ఆసు పత్రులను ఆమె తనిఖీ చేశారు. జరుగుమల్లి, కొండేపి, పెట్లూరు, మర్రిపూడి, పొదిలి గ్రామాల్లో ఆమె తనిఖీ నిర్వహించారు. మోతాదు ఎక్కువగా వాడుతున్న ఆర్ఎంపీలకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు కొంతమంది మోతాదుకు మించి మందులు వాడుతున్నారని, రక్త పరీక్ష కేంద్రాల్లో కూడా కొన్ని లోపాలు ఉన్నాయని ఆమె తెలిపారు. అలాంటి వారిపై చట్టపరిమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ కి డిజిపి డిస్క్ అవార్డు

● **2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, తదితర విభాగాలలో ఎస్పీ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తింపు**








**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రతిష్టాత్మకమైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిస్క్ (డిజిపి డిస్క్ అవార్డు ) అవార్డు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ కి దక్కింది. గౌరవ రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం మంగళగిరిలో ప్రదానం చేశారు. 2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాలలో ఎస్పీ గారు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించి పతకం కూడా అందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని ఎస్పీ గారు సమర్థవంతంగా నిర్వహించి కీలక కేసుల్లోని నిందితులకు 100 శాతం శిక్షలు పడేలా కృషి చేశారు. అదే విధంగా మద్దిపాడు పియస్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం.కృష్ణమూర్తి కి డి.జి.పి కమెండేషన్ డిస్క్ ను గౌరవ రాష్ట్ర డిజిపి గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా ఎస్పీ గారు డి.జి.పి కమమెండేషన్ డిస్క్ అవార్డు అందుకోవడంతో జిల్లాలోని పోలీసు వర్గాల నుండి హర్షం వ్యక్తమయ్యింది.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సత్యనారాయణ






**ఒంగోలు, కలంకౌంటర్ :** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ చిన్ని రామ సత్యనారాయణ ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాసవి సేవా అధ్యక్షులు పెనుగొండ శీను ప్రకాశం జిల్లా ఒంగోలు వైశ్య భవన్ కు ఘనంగా ఆహ్వానించారు. తదుపరి రాష్ట్ర అధ్యక్షులు వారు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి విగ్రహానికి, మహాత్మ గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైశ్య భవన్ నందు ఆయనను ఘనంగా సన్మానించారు. చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఒంగోలు పట్టణమునందు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వైశ్య భవన్ అందరికీ అందుబాటులో ఎంతో బాగుందని ఆయన అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్యులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తనను ఆహ్వానించి సన్మానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, అలాగే వీరితోపాటుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరువీధి ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేగు షణ్ముఖం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మెంటా బ్రహ్మగుప్త, రాష్ట్ర అదనపు కోశాధికారి నారాయణ విశ్వేశ్వరరావు, అదనపు ప్రధాన కార్యదర్శి గుంట్ల రామ్మోహన్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వందనం జగన్నాథ రావు, చీమకుర్తి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వెచ్చ సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వెలగా శ్రీరామ్మూర్తి, తదితరులు విచ్చేయడం జరిగింది వీరిని ఘనంగా సన్మానించడం జరిగినది

# తులసి అర్చన



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం లో వేంకటేశ్వరస్వామి కి తులసి అర్చన, కర్పూర హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, ఉపాధ్యక్షుడు సామా కాంతారావు, బైసాని హయగ్రీవరావు తదితరులు పాల్గొన్నారు.





మచిలీపట్నం 11వ డివిజన్ లో జరిగిన "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి , మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్లు, పట్టణ అధ్యక్షులు సలార్ దాదా,కన్వీనర్లు, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, అభిమానులు.

-మచిలీపట్నం,కలంకౌంటర్ :



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ నెల 18న ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేయనున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్.ఎస్ చక్రధరరావు తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అనువంశిక ధర్మకర్తలు చల్లపల్లి రాజా వంశీయుల పర్యవేక్షణలో ఈ నెల 17 నుంచి 19 వరకూ సుబ్రహ్మణ్య షష్టి కళ్యాణ మహెూత్సవాలు నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వేడుకలకు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా స్వాగత ద్వారం, పంచాయతీ డ్రైనేజీ, కమర్షియల్ కాంప్లెక్స్, వసతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని, అభివృద్ధి పూర్తి అయిన కోనేరు ప్రారంభిస్తారని తెలిపారు.

మోపిదేవి,కలంకౌంటర్ :

# వివాహ వార్షికోత్సవ వేడుకలు

- శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో
- కలంకౌంటర్ పత్రిక అధినేత దంపతులు కు శుభాకాంక్షలు











**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్** : కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ - వాసవి దేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని అనంతరం రవికుమార్ మా ట్లాడుతూ పత్రిక అభ్యున్నతికి, మా కుటుంబానికి అండగా ఉంటూ మీ కుటుంబ సభ్యులుగా మా కుటుంబాన్ని ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలపడం మా అదృష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారు... శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, మచిలీప ˊట్నం అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ,శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ గుడివాడ మెహెర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు సామా కాంతారావు,జల్లూరి గోపీ,ఊర రామాంజనీయులు, కొప్పర్తి రవి శంకర్, ఉదయగిరి సతీష్, ఉడత్తు కిషోర్, ఉడత్తు సురేష్, ఉడత్తు శ్రీనివాస్, అన్నం బాబురావు,, తమ్మన రామ్మోహన్ రావు, తుమ్మలపల్లి శ్రీనివాస్, తుమ్మలపల్లి విశాలాక్షి, మాటూరి శ్రీలక్ష్మి, సామా అపర్ణ, సామాస్ అధినేత సామా శ్యామ్, ఉదయగిరి మురళీ, యెండూరి సురేష్,చెక్కా అనిల్ కుమార్, కృష్ణ,జాయింట్ సెక్రటరీ బైసాని హయాగ్రీవరావు,జయవరపు ప్రసాద్,ఎండూరి శ్రీనివాస్,ఊర సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.











Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com